క్లుప్తంగా

నేడు మందకృష్ణ మాదిగ రాక

చింతపల్లి : మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో సోమవారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య, మండల ఇన్‌చార్జ్ యేసు, ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం వింజమూరు గ్రామంలో నిర్వహించే దేవరకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరవుతున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

డిండి : మండల కేంద్రానికి చెందిన పోలం కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఆదివారం డిండి పట్టణ శివ పార్వతి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.15వేలు ఆర్థిక సాయంగా అందజేసారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో ఆ సంఘం అధ్యక్షుడు శ్రీను, ప్రేమ్‌కుమార్, వెంకటేష్, రాములు, లక్ష్మణ్, సాయి, మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నెహ్రూనాయక్



నెహ్రూనాయక్‌కు నియామకపత్రం అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

మిర్యాలగూడ : దామరచర్ల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధీరావత్ నెహ్రూ నాయక్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం ఆయన డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్ ఆయనకు నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూనాయక్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ జనార్దన్, నాయకులు లింగానాయక్, శ్రీనివాస్, దినేష్‌నాయక్, బాలు, తిరుపతిరావు, హుస్సేన్, శ్యామ్ పాల్గొన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



భగవద్గీతపై ప్రచారం చేస్తున్న సభ్యులు

హాలియా : త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక సమితి ఆధ్వర్యంలో ఆదివారం అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సేవా సమితి అధ్యక్షుడు పగిడిమర్రి వెంకటేశం మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు మేకల శ్రీనివాసులు, చంద్రమౌళి, కమలాకర్, పరమేష్, సైదులు, నరసింహ, లింగస్వామి, వెంకటమ్మ, కవిత, మమత, శోభ, పార్వతమ్మ తదితరులు ఉన్నారు.

నీల్ జెండా ఎగరడం ఖాయం



ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్పీ అభ్యర్థి

చింతపల్లి : దేవరకొండ ఖిల్లాపై నీల్ జెండా ఎగరడం ఖాయమని బీఎస్పీ అభ్యర్థి వెంకటేశ్ చౌహాన్ అన్నారు. మండల పరిధిలోని గొల్లపల్లి, ప్ర శాంతపురి తండాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు వారాల ఆంజనేయులు, రాజారావు, సహాని, లలిత, ముదిగొండ మొగిలయ్య, రమేశ్, శ్రీకాంత్, జగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

అడవిదేవులపల్లి : మండలంలోని చింతచెట్టు తండాకు చెందిన నేనావత్ స్వామి, బంగారి కుంటతండాకు చెందిన కారంతోత్ హరిల సెల్ ఫోన్లు పొగొట్టుకున్నారు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ ద్వారా రికవరీ చేసి బాధితుడికి పోలీసులు సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమ స్ఫూర్తితో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- నాగార్జునసాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి భగత్, చిత్రంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : తెలంగాణ ఉద్యమ సమయంలో యువత చూపిన అదే స్ఫూర్తితో బీఆర్ఎస్‌ను గెలిపించాలని, ప్రతి ఇంటిని, ప్రతి గుండెనూ తట్టాలని సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన అనుముల మండల, హాలియా పట్టణ బూత్‌స్థాయి ఇన్‌చార్జ్‌ల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా యువత ప్రతి ఇంటికి వెళ్లాలని, సీఎం కేసీఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రతిపక్ష పార్టీల తీరును ఎండ గట్టాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావాలనే ఆవశ్యకతను తెలుపుతూ రూపొందించిన బీఆర్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాని పార్టీ కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని కోరారు. అనంతరం అనుముల మండలంలోని పులిమామిడి, కొసలమర్రిగ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు అంజయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అనుముల ఎంపీపీ సలహాదారు ఆవుల పురుషోత్తం, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, కేవీ రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యం, సైదాచారి, రమణ, కౌన్సిలర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు



గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ : కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ మిర్యాలగూడలో బీఆర్ఎస్ గెలుపనకు కృషిచేయాలని ఆ పార్టీ అభ్యర్థి భాస్కర్‌రావు అన్నారు. పట్టణంతోపాటు మిర్యాలగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, సీపీఎం, బీజేపీ, పార్టీలకు చెందిన సుమారు 450 మంది ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి, నాయకులు శిరసనగండ్ల ఈశ్వరాచారి, మల్లిఖార్జునచారి, యాదగిరి, నాగాచారి, వెంకటాచారి, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్రంలో పేదలు, దివ్యాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తూ అండగా నిలుస్తుందని ఆలిండియా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి పానుగోటి చౌక్కారావు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.4వేలు, వృద్ధాప్య, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.2వేలు పింఛన్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు.

బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతోనే కాంగ్రెస్‌లోకి వలసలు



డిండి : ఉపసర్పంచ్ వెంకటేశ్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న బాలునాయక్

డిండి : గడిచిన తొమ్మిదిన్నరేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలతోనే కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయని, ఆ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు ఎర్రగుంటపల్లి, వావిల్‌కోల్, శేషాయికుంట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన దాదాపు 200 మందికి బాలూనాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, దామెదర్‌రావు, బద్దెల శ్రీను, వెంకటేష్, గిరిష్ యాదవ్, దినేష్, లక్ష్మణ్, పోల వెంకటేష్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని నెల్వలపల్లి, తిరుమలాపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు వంద మంది ఆదివారం దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, నాగయ్య, వినోద్ తదితరుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ వాహనం తనిఖీ

దేవరకొండ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. ఆదివారం దేవరకొండ నుంచి హైదరాబాద్ వైపుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీలకు ఆయన పోలీసు అధికారులకు సహకరించారు.

మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి రవీంద్రకుమార్

దేవరకొండ : రాబోయే ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ కోరారు. మండల పరిధిలోని కమలాపురం, గొట్టిముక్కల, గిరిజానగర్ తండాలకు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి ఆదివారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యానాయక్, మారుపాకుల సురేష్‌గౌడ్, టీవీఎన్.రెడ్డి, హనుమంతు వెంకటేశ్‌గౌడ్, బద్యానాయక్, యాదయ్య, పర్వతాలు, తిరుపతయ్య, కల్యాణ్‌నాయక్ పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లపై మోదీ ప్రకటన చేయాలి

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 7న హైదరాబాద్‌లో ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే బీజేపీ బీసీల ఆత్మ గౌరవ సభకు హాజరవుతున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు 33శాతం కల్పిస్తామని మోదీ ప్రకటన చేయాలన్నారు. అదే విధంగా బీసీలకు కూడా జనాభా ప్రాతిపదికన విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బిసిల జనగణనను చేయాలని, బీసీలకు కేంద్రం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని లింగం గౌడ్ డిమాండ్ చేశారు.

కలిసికట్టుగా కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి



మాడుగులపల్లి : బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జైవీర్‌రెడ్డి

మాడుగులపల్లి : గ్రామాల్లో కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కన్నెకల్ గ్రామానికి చెందిన మాడుగులపల్లి మండల బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు మారెపల్లి లక్ష్మీరెడ్డి, సుధాకర్ రెడ్డిలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి జైవీర్ రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జైవీర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చే సిన కార్యక్రమంలో జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతోనే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని దీమా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దవూర: నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పొట్టిపాక కాంతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దళిత బహుజన ఆత్మీయ సమ్మెళన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, నిరుద్యోగ భృతి, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇళ్లు వంటి హామీలు నీటిమీద రాతలే అయ్యాయని విమర్శించారు. ఉప ఎన్నికలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. దళితులకు న్యాయం జరిగింది అంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బసిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ తుడుం అంజయ్య, నాయకులు సీహెచ్ వెంకటయ్య, కలకొండ సాంబశివుడు, వంశీ, శ్రీను, జానయ్య, మహేందర్, ప్రదీప్, ఉపేందర్, చింటూ, జానయ్య, అర్జున్, పరమేష్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా జానారెడ్డి తనయుడు కుందూరు జైవీర్ రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ ధనావత్ భారతీ కోరారు. మండలంలోని మాటూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తండాల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రటించిన ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల బాక్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎస్టీ సెల్ అధక్షుడు వెంకట్రాం నాయక్, పాండు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉండాలి

నల్లగొండ టౌన్ : రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడానికి బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలో బీసీ రాజ్యాధికార సమితి నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ 65 శాతం ఉన్న బీసీలు 12 శాతం ఉన్న ఇతర కులాలకు పదవులు కట్టబెట్టడం సరికాదన్నారు. బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో అలివేలు, పద్మ, సతీష్‌కుమార్, అజయ్, కోటి, మత్స్యగిరి పాల్గొన్నారు.

అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలి

నల్లగొండ టౌన్ : షెడ్యూల్డ్ కులాల శాఖ నల్లగొండ డీడీ కార్యాలయంలో అక్రమ డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డీడీ కార్యాలయం పూర్తిగా అవినీతిమయమైందని, విచారణ చేపట్టి ప్రక్షాళన చేయాలని ఉన్నతాధికారులను కోరారు.

ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వండి



హాలియా : ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి నివేదితారెడ్డి

హాలియా : వచ్చే శాసనసభ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఒకసారి బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితరెడ్డి కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రజల్లో బీజేపీపై ఆదరణ పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, నియోజక వర్గ కన్వీనర్ చలమల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

చర్చి, దేవాలయాలకు విరాళం అందజేత

మాడుగులపల్లి : మండలంలోని పలు దేవాలయాలు, చర్చిలకు ఎంపీపీ శ్రీవిద్య విరాళాలను ఆదివారం అందజేసింది. కాల్వలపల్లి గ్రామంలో చర్చి నిర్మాణానికి రూ. లక్ష, బొమ్మకల్ గ్రామంలో శ్రీ సీతారాంమజనేయ దేవాలయ నిర్మాణానికి రూ.30వేలు, బీమనపల్లి గ్రామంలో బోడ్రాయి ప్రతిష్ఠ, సీతారామాంజనేయ దేవాలయ నిర్మాణానికి రూ. 20 వేలు, బొమ్మకల్‌లోని చర్చి ప్రహరీ నిర్మాణానికి రూ. 8 వేలను మాడుగులపల్లి ఎంపీపీ శ్రీవిద్య రాజు తన గౌరవ వేతనం నుంచి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు ఎంపీపీ శ్రీవిద్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు, రేవ. నకిరేకంటి హరిబాబు, కేసీని పూర్ణయ్య, నాంపల్లి జగన్, దాసరి వెంకన్న, చిట్యాల వెంకన్న పాల్గొన్నారు.

నిరుపేదకు చేయూత

నకిరేకల్ : నల్లగొండలోని పెద్దబండ వద్ద హనుమాన్ గుడి సమీపంలో నివాసం ఉంటున్న సంకరబోయిన లక్ష్మి కి బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టడంతో స్థానిక ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. లక్ష్మి భర్త ఏడేళ్ల ఏళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న లక్ష్మికి నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ప్రతినిధులు ఆస్పత్రికి వెళ్లి రూ.20,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, రాసమల్ల శ్రీను, కందుకురి శ్రీకాంత్, సంకోజు సతీష్, గుండ్ల సైదులు, మాదగోని కృష్ణ, అల్లి సుభాష్‌లు తదితరులు పాల్గొన్నారు.

ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కొండమల్లేపల్లి : ఎన్నికల నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజల్లో భద్రతపై నమ్మకం కలిగించేందుకు ఆదివారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని గుడిపల్లి, చింతచెట్టుతండా, గాజీనగర్‌లలో కవాతుఇర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

రామానుజాచార్యులకు ఘన నివాళి



మిర్యాలగూడ : రామానుజాచార్యులు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న చొక్కారావు



హాలియా : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ సంఘం నేతలు

మిర్యాలగూడ : రాష్ట్రపతి అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆలిండియా దివ్యాంగుల సమాఖ్య కార్యదర్శి పొనుగోటి చొక్కారావు, కోశాధికారి లింగారెడ్డిలు ఆదివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ హోదాలో రామానుజాచార్యులు ఎంతో కృషిచేశారని అన్నారు. ఆయన మృతి దివ్యాంగుల సమాజానికి తీరని లోటన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

హాలియా : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామానుజా చార్యులు అకాల మృతి చెందడంపై ఆయన చిత్రపటానికి పీఆర్‌టీయూ సంఘం నాయకులు నివాళులర్పించారు. అనుముల, పెద్దవూర, తిరుమలగిరి మండలాలకు చెందిన పీఆర్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘం నాయకులు రామానుజాచార్యులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నెమలి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మందా సైదులు రావు గౌతమ్, రాష్ట్ర అసోసియేట్ మాజీ అధ్యక్షుడు వాసుదేవుల పుల్లారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మేదరి దేవేందర్, ఉపాధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, తిరుమలగిరిసాగర్ మండల అధ్యక్షుడు పరుశురాం గౌడ్, లెక్చరర్ కంభంపాటి లక్ష్మణ్, వాసుదేవుల ఉపేందర్‌రెడ్డి, మాలే అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8న సీపీఎం అభ్యర్థి జూలకంటి నామినేషన్

మిర్యాలగూడ : ఈనెల 8న మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి సీపీఎం పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ వేస్తున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు పదివేల మంది జన సమీకరణతో పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేయనున్నట్లు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. దీని కోసం ఇప్పటికే నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు

చింతపల్లి : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు హెచ్ఎండబ్ల్యూఎస్ బీఆర్‌టీయూ సంఘం మద్దతు తెలుపుతుందని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేరళ్లపల్లి కృష్ణయ్య తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్ ప్లాంట్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. వారి సమస్యలపరిష్కారినికి కృషి చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్ కార్మికులు ఏకగ్రీవంగా బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మైనం కొండల్, జంగయ్య, రాజీవ్, శ్రీనివాస్, వెంకటేశ్ దవళయ్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు

మిర్యాలగూడ : 'సేవ్ కాంగ్రెస్- సేవ్ మిర్యాలగూడ' అనే నినాదంతో కాంగ్రెస్ నాయకులు ఈనెల 17న చేపట్టిన ర్యాలీలో భాగంగా ట్రాఫిక్ అంతరాయం కలిగించడంతోపాటు వన్ వే రోడ్డును బ్లాక్ చేసినందుకు కాంగ్రెస్ నాయకులపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, నాయకులు గుంజ శ్రీనివాస్‌రెడ్డి, రుణాల్‌రెడ్డి, సిద్దు నాయక్, అజారుద్దిన్, చిలుకూరి బాలు, బెజ్జం సాయి, నాగలక్ష్మీతోపాటు మరికొందరిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నెంబర్ 284/2023 ఐసీపీ 108, 341, 290 సెక్షన్ల కింద అక్టోబర్ 18న కేసు నమోదు చేశారు. కాగా కాంగ్రెస్, సీపీఎం పొత్తులో భాగంగా సీపీఎంకు మిర్యాలగూడ స్థానాన్ని కేటాయించొద్దని అక్టోబర్ 17న దామరచర్ల మండలం రాళ్లవాగుతండాలోని మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ధీరావత్ రాగ్యానాయక్ స్థూపం వద్ద నుంచి 4వేల మందితో ర్యాలీ చేపట్టారు. మిర్యాలగూడ పట్టణంలో రాజీవ్‌చౌక్ నుంచి హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జీ వరకు కుడి వైపు రోడ్డును బ్లాక్ చేసి ర్యాలి నిర్వహించారు. ఆ సమయంలో ట్రాఫిక్ అంతరాయం పెరగడంతోపాటు రోడ్డును బ్లాక్ చేయడం కారణంగా వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం ఆలస్యంగా ఆదివారం వెలుగు చూసింది.

చేతివృత్తిదారులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి




హైదరాబాద్‌కు తరలివెళ్తున్న విశ్వబ్రాహ్మణులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో రజకులు, నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన మాదిరిగానే విశ్వబ్రాహ్మణులకు సాంప్రదాయ కుటీర పరి శ్రమలు నిర్వహిస్తున్న చేతి వృత్తిదారులకు కూడా ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వెంకటాచారి, అన్నభిమోజు నాగార్జునచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోవర్ధనాచారి డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వబ్రాహ్మణ సంఘం మహాగర్జన సభ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండలోజు సైదాచారి, మండల అధ్యక్షులు ఈశ్వరాచారి, స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు మధుల ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి విశ్వబ్రహ్మణులు భారీగా తరలివెళ్లారు. ముందుగా ఈ ర్యాలీని వారు సంఘం జెండాను ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఈ సమావేశంలో నాగేంద్రాచారి, యాదగిరి, కాంచనపల్లి సైదాచారి, తాడోజు శ్రీనివాసాచారి, శ్రీపాద లోకాచారి, అనుముల దుర్గాచారి, ఏడుకొండలు, పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభకు తరలిరావాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

మిర్యాలగూడ : హైదరాబాద్‌లో ఈనెల 11న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీనగర్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ సన్నాహక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ఓట్ల కోసం తిరుగుతున్నాయని, తాము మాదిగ జాతి బిడ్డల భవిష్యత్ కోసం తిరుగుతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు ఏ పార్టీ వారు గెలిచినా, ఓడినా మాదిగలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించినప్పుడే మాదిగల గెలుపు అని, మన భవిష్యత్ మన పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు మందకృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరు సోమయ్య, దైద సత్యం, రాజశేఖర్, రామకృష్ణ, సైదులు, విజయ్, వెంకటేష్‌గౌడ్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, సైదులు, శ్రీను, కిరణ్, గోపి, శంకర్, నరేష్, మొండికత్తి లింగయ్య, అహ్మద్‌ఖాన్, బొంగరాల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.